17న పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

- హాజరుకానున్న కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్
- తెలంగాణ విమోచన దినోత్సవ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి

హైదరాబాద్,ఆంధ్రప్రభ:తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం, స్వేచ్ఛ లభించిన రోజు సెప్టెంబర్ 17. పోరాట చరిత్రను నేటి తరానికి తెలియకుండా ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం దాకా తొక్కి పెడుతున్నారని తెలంగాణ విమోచన దినోత్సవ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. ఈ నెల 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బీజేపీ నాయకులు తమ ఇండ్లపై ఈ నెల 13న జాతీయ జెండాలను ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల కరపత్రం, డోర్ స్టిక్కర్లను బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీ నాయకులు గూడూరు నారాయణ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విమోచన కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి సెప్టెంబరు 17 పురస్కరించుకుని నిర్వహించే కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ, ఒక ప్రాంతానికి స్వేచ్ఛ దొరికిన రోజు అంటే చాలా గొప్ప పండుగ అని వర్ణించారు. అలాంటి పండుగ రోజుకు ప్రత్యేకంగా గుర్తింపు లేకుండా రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ఆలోచిస్తున్నాయని విమర్శించారు. నిజాం నిరంకుశ పాలన తెలియజేసేలా పోరాట చరిత్రను చిత్రీకరించిన రజకార్ సినిమా ఈ నెల 11న ఐమ్యాక్స్‌లో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ సినిమాను వీక్షించేందుకు ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లు పాల్గొంటారని తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ఫైలుపై సంతకం చేయించి, సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

13న జాతీయ జెండా ఎగురవేయాలి

నిజాం పాలనను ఎదుర్కొని పోరాటం చేసిన యోధుల త్యాగాలు, చరిత్ర నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని బీజేపీ నిరంతరం డిమాండ్ చేస్తోందన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంగా సెప్టెంబరు 17ను అధికారికంగా జరపాలని బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు, ర్యాలీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 13న రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. 14, 15 తేదీలలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన యోధుల చరిత్ర స్థలాలను సందర్శించాలన్నారు. 14-16 తేదీల్లో రాష్ట్రస్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి రజకార్ల అకృత్యాల గురించి, పోరాట యోధుల గురించి ప్రజలకు వివరించాలన్నారు. 17న కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి జిల్లాలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రతి జిల్లాలో జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు.

నాటు పడవ బోల్తా... ఒకరి గల్లంతు

పోలీసులు గాలింపు

చెన్నూర్, (మంచిర్యాల) ఆంధ్రప్రభ: మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం సుందరశాల (అన్నారం బ్యారేజ్) వద్ద నాటు పడవ బోల్తా పడ్డ సంఘటనలో ఒకరు గల్లంతయ్యారు. చెన్నూర్ టౌన్ సీఐ దేవేందర్ రావు సమాచారం మేరకు మహారాష్ట్ర గడ్చిరోల్లి జిల్లా సిరోంచకు చెందిన తూముకూరి కిష్టస్వామి, గడ్డం వెంకటేష్‌లు చెన్నూరు మండలం పొక్కుర్ గ్రామానికి చెందిన చోంకసంపత్ వద్ద చిన్న నాటు పడవ కొనుగోలు చేసి, దానితో గోదావరి గుండా నడుపుకుంటూ తమ ప్రాంతానికి వెళ్ళే క్రమంలో అన్నారం బ్యారేజ్ వద్ద గేట్లు దాటుతున్న సమయంలో ప్రవాహ దాటికి పడవ తలకిందలై ఇరువురు నీటిలో గల్లంతు కాగా .. అందులోనుంచి కిష్టస్వామి ఈత కొడుతూ గోదావరి ఒడ్డు కు చేరుకున్నాడు. వెంకటేష్ నీటి ప్రవాహంలో గల్లంతు అయినట్లు సీఐ వెల్లడించారు. గల్లంతైనా వెంకటేష్ కొరకు గాలింపు చర్యలు చేపడుతున్నట్లు సీఐ పేర్కొన్నారు.

రోడ్డు సౌకర్యం లేక.. గర్భిణి అవస్థలు

అప్పుడే పుట్టిన శిశువు మృతి

భీంపూర్, (ఆదిలాబాద్) ఆంధ్రప్రభ: రోడ్డు బాగులేని కారణంగా గ్రామానికి అంబులెన్స్ రాక అప్పుడే పుట్టిన ఆడ శిశువు మృతి చెందిన ఘటన సోమవారం ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని భగవాన్‌పూర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబీకుల వివరాల ప్రకారం సీక్రం ప్రియాంకా మహారాష్ట్ర లోని కెలాపూర్ తాలూకా దర్యాపూర్ గ్రామంలో నివాసం ఉంటోంది. ఐతే పురుడు కోసం గ్రామంలోని తన పుట్టింటికి వచ్చింది. సోమవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో పురుటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌కు స్థానికులు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది గ్రామానికి బయలు దేరగా అంబులెన్స్ అర్లీ టి వాగు దాటుకొని ముందుకు వెళ్లలేక పోయింది. దీంతో 108 సిబ్బంది అంబులెన్స్ రావడం లేదని, కుటుంబీకులు ఎలాగైనా ఇక్కడివరకు గర్భిణిని తీసుకురావాలని చెప్పడం తో ఇతర వాహనాల కోసం వెతికే లోపు ప్రియాంకకు ఆడ శిశువు జన్మించి మృతి చెందినట్టుగా తెలిపారు. తమ గ్రామానికి సరైన రోడ్డు వసతి ఉంటే గ్రామానికి అంబులెన్స్ వచ్చి ఉండేదని, శిశువు సురక్షితంగా జీవించి ఉండేదని గ్రామస్థులు, కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సురవరం పేరుతో గ్రంథాలయం

తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్

హైదరాబాద్,ఆంధ్రప్రభ:తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమంలో సీపీఐకి ప్రత్యేక స్థానం ఉందని తెలంగాణ రాష్ట్రగ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ చెప్పారు. ఇందులో కమ్యూనిస్టు అగ్రనాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి కృషి మరవలేనిదన్నారు. కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ సంస్థలో సోమవారం సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సురవరం సుధాకర్‌రెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన గ్రంథాలయం లోగోను తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉప కులపతి ఆవుల మంజులత ఆవిష్కరించారు. అనంతరండాక్టర్ రియాజ్ మాట్లాడుతూ, సురవరం సధకర్‌రెడ్డి గ్రంథాలయం తన చేతుల మీదుగా ప్రారంభించే అదృష్టం రావడం జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని అన్నారు. సమాజంపై సాహిత్యం ప్రభావం ఉంటుందని, అభ్యుదయవాదులందరినీ ఒక చోటకి చేర్చి ప్రోత్సహించే బాధ్యతను సీపీఐ తీసుకోవాలని కోరారు. ఈ సభకు అధ్యక్షత వహించిన సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ, సురవరం సుధాకర్‌రెడ్డి ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నేత అని అన్నారు. దేశ, అంతర్జాతీయ రాజకీయాల్లోనే కాకుండా విద్యార్థి, యువజన నాయకుడుగా క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్ రావు, సీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సురవరం సుధాకర్‌రెడ్డి సతీమణి డా.బీవీ విజయలక్ష్మి తదుతరులు పాల్గొన్నారు.

ముగ్గురు ప్రభుత్వ వైద్యులపై సస్పెన్షన్ వేటు

'సృష్టి' అక్రమాల వ్యవహారం..

అమరావతి, ఆంధ్రప్రభ: హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా నడుస్తూ సంతాన సాఫల్య సేవల్లో అక్రమాలకు సంబంధించిన 'సృష్టి' కేసులో ప్రభుత్వ వైద్య కళాశాలలు బోధనాసుపత్రులకు చెందిన ముగ్గురు వైద్యులను ఏపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ వ్యవహారంలో ఆంధ్ర మెడికల్ కాలేజీ, విశాఖపట్నం లో ఏనస్థిషి యా విభాగాధిపతి డా. వాసుపల్లి రవి, గైనకాలజీ విభాగంలో అసోసియే ట్ ప్రొఫెసర్ డా.పి. ఉషాదేవి, శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాలలో పిడియాట్రిక్స్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎ. విద్యుల్లతపై గత నెలలో ఆరోపణలు వచ్చాయి. వీరు ముగ్గురిపై హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. సరోగసీ చట్టం, జువెనైల్ జస్టిస్ చట్టం లోని పలు సెక్షన్ల క్రింద వీరిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు గత నెల 28న హైదరాబాద్ పోలీసులు అధికారికంగా తెలిపారు. ఈక్రమంలో ముగ్గురు వైద్యులపై నమోదైన ఆరోపణల తీవ్రత దృష్ట్యా వారిని పోలీసులు అరెస్ట్ చేసిన తేది నుంచి సస్పెండ్ చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలిచ్చారు. వీరిని విధుల్లో కొనసాగిస్తే వ్యవస్థ పట్ల ప్రజా విశ్వాసం సన్నగిల్లుతుందని, కేసుల విచారణకు ఆటంకం కలిగించే అవకాశమున్నందున వారిని సస్పెండ్ చేయాలని మంత్రి ఆదేశించారు.

ఈ ముగ్గురు వైద్యులు సృష్టి అక్రమాల కేసులో అరెస్ట్ అయినట్లు గత నెల 9న వార్త లొచ్చినప్పటికీ వారిపై చర్యలు తీసుకొనటానికి ఆలస్యం ఎందుక యిందని మంత్రి సంబంధిత అధికారుల్ని ప్రశ్నించారు. ఈ నేప థ్యంలో వెంటనే నిర్ధారణ కోసం సంప్రదించగా, గత నెల 28న అరెస్ట్ తేదీలు, నిందితులు జ్యూడిషియల్ కస్టడీ లో ఉన్న వ్యవధి వివ రాలను హైదరాబాద్ పోలీసులు తెలిపారని అధికారులు వివరిం చారు. సృష్టి అక్రమాలు మీడియా లో వచ్చిన కొద్దిరోజులు ముందు నుంచి ఆ ముగ్గురు వైద్యులు విధుల్లో లేరని, తదనంతరం వారిని సంప్రదించడానికి ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్ళు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని మంత్రికి అధికారులు వివరించారు.

వంద రోజుల ప్రణాళికతో.. రూ.20 కోట్ల అదనపు ఆదాయం

- 9,484 నివాసాలకు ఆస్తి పన్ను సవరణ
- కొత్తగా 11,140 వాణిజ్య లైసెన్స్‌లు జారీ
- స్వయం సహాయక సంఘాలకు రూ. 10 కోట్ల రుణాలు
- 100 రోజుల ప్రణాళిక పురోగతిపై మున్సిపల్ శాఖ హర్షం

హైదరాబాద్, ఆంధ్రప్రభ:తెలంగాణ రైజింగ్ -2047 పేరుతో పట్టణ ప్రాంతాలలో 100 రోజుల ప్రణాళిక పేరుతో మున్సిపల్ శాఖ చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌తో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ప్రజలకు మెరుగైన సేవలతో పాటు దాదాపు రూ. 20 కోట్ల ఆదాయాన్ని పెంచుకుంది. పట్టణ ప్రాంతాలలో ఎలాంటి విపత్తులైనానా ఎదుర్కొనే దిశగా ఒక చర్య- ఒక మార్పు నినాదంతో మున్సిపల్ శాఖ ఈ వంద రోజుల ప్రణాళికతో స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. ఈ ఏడాది రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 న ప్రారంభమైన వంద రోజుల ప్రణాళిక కార్యక్రమం నేటితో పూర్తి కానుంది. ప్రత్యేక డ్రైవ్ కారణంగా 27 లక్షలకు పైగా గృహాలలో పరిశుభ్రత, పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పట్టణాలలో స్థిరమైన అభివృద్ధి సాధించేలక్ష్యంతో నిర్వహించిన ఈ 100 రోజుల ప్రణాళికలో సాధించిన పురోగతిపై మున్సిపల్ శాఖ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

27 లక్షల గృహాలలో స్వచ్ఛతపై అవగాహన...

ఈ డ్రైవ్‌లో స్వచ్ఛ భారత్ మిషన్, అమృత్ సంస్కరణలను అమలు చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని మరింత మెరుగు పర్చేందుకు కృషి చేశారు. పట్టణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచడం, నాలాల నిర్వహణను మెరుగుపర్చడం, గృహాల లో వ్యర్థాల విభజన, కంపోస్టింగ్, కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు స్వయం సహాయక సంఘాలకు రుణాలు పంపిణీ చేయడం, వీధి వ్యాపారులను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టారు. మొత్తం ఈ వంద రోజుల్లో 250 కిలోమీటర్ల మేర నిర్వహించిన ర్యాలీలో 37 వేల మంది పౌరులను భాగస్వామ్యం చేశారు. 27 లక్షలకు పైగా గృహాలలో వ్యర్థాల విభజన, కంపోస్టింగ్‌పై అవగాహన కల్పించారు. అమృత్ మిత్ర ఉమెన్ ఫర్ ట్రీస్ కింద 11 వేల స్వయం సహాయక సంఘాల ద్వారా 25 వేల మొక్కలను నాటారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేలకు పైగా పారిశుధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు అందించడంతో పాటు 15 లక్షల ఇళ్లలో పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు. 18,351 కి.మీ. వరద నీటి కాలువలు, నాలాలను శుభ్రం చేశారు. 4,357 తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేశారు.

ఆస్తి పన్ను సవరణతో...

రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో 2024-25 ఏడాదిలో రూ.1300 కోట్ల ఆస్తి పన్ను వసూలైంది. ఇంకా రెసిడెన్సియల్ కేటగిరీలో వ్యాపారాలు నిర్వహిస్తున్న 9484 నివాస ఆస్తులకు ఆస్తి పన్ను సవరించారు. దీంతో మున్సిపల్ శాఖకు దాదాపు రూ. 13 కోట్ల ఆదాయం రానుంది. ఇప్పటి వరకూ వాణిజ్య లైసెన్స్‌లు లేని 11,140 వ్యాపార సంస్థలకు లైసెన్స్‌లు జారీ చేయడం వలన మరో రూ. 6 కోట్లకు పైగా ఆదాయం పెరగనుంది. 7,978 స్వయం సహాయక సంఘాలకు రూ.10 కోట్లకు పైగా రుణాలను పంపిణీ చేశారు. మేళాల ద్వారా నిర్వహించిన స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల అమ్మకాల ద్వారా రూ.71.71 లక్షల ఆదాయాన్ని పొందారు. రాష్ట్రంలోని 140కి పైగా ఉన్న మున్సిపాలిటీల పరిధిలో 1.40 లక్షల నీటి కనెక్షన్లు ఆన్‌లైన్‌లో నమోదయ్యాయి.

హెచ్ఎండీఏ కార్యాలయం వద్ద ట్రిపుల్ఆర్ బాధితుల ధర్నా

హైదరాబాద్,ఆంధ్రప్రభ: రీజినల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ దక్షిణ తెలంగాణ జిల్లాలకు చెందిన పలువురు రైతులు సోమవారం హెచ్ఎండీఏ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ప్రాణం పోయినా సరే ట్రిబుల్ ఆర్ కు పంట పొలాలు ఇవ్వం అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం ఆస్తుల సేకరణకు సర్వే బాధ్యతలను థర్డ్ పార్టీ అప్పగించడంతో బాధిత రైతులు కొన్ని రోజులు అధికారులు చుట్టూ తిరుగుతున్నారు. అయితే.. ఈ విషయంపై ఇటు హెచ్ఎండీఏ, అటు ఆర్ అండ్ బీ అధికారులు మాకు సంబంధం లేదంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తుండగా సోమవారం నిరసన ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ సెక్రటరీ ఆర్. ఉపేందర్ రెడ్డి రైతులతో చర్చలు జరిపారు.

ప్రకటన

08/12/2025 తేది నుండి మా **కాలికామన్** బ్రాంచ్ (673/A/1, 1వ అంతస్తు, ఎటిబార్ చౌక్, మండి మీర్ ఆలమ్, పాత నగరం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, ఎస్ - 500 002. ఫోన్ : 9746212276 / 7994434214) యొక్క అన్ని వ్యాపార సంబంధమైన లావాదేవిలను **కాలికామన్ కొత్తది** బ్రాంచ్ (**లడ్డూ కాంప్లెక్స్, డోర్ నం. 22/3/377, సిఐడిఐ, 22/03/377/, 4&4A, 22/03/77 4** మరియు సి మరియు డి, మీరాల మండి మెయిన్ రోడ్డు, మీర్ చౌక్, మీర్ చౌక్ పోలీస్ చౌకి, మీరల మండి, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ, పిన్ - **505 209.** ఫోన్: **9746212276 / 7994434214)** చిరునామా కు తరలించడం జరుగుతుంది. దయచేసి మా ఖాతాదారులు వారి వారి లావాదేవిల మరియు ఇతర అవసరాల నిమిత్తం ఈ కొత్త చిరునామా లోని మా బ్రాంచ్ ని సంప్రదించగలరు.

ఇతర వివరములకొరకు ఈ క్రింది ఫోన్ నంబర్ల పై సంప్రదించగలరు :

Call: 9143430328 / 8897930845

MANAPPURAM FINANCE LTD.
CIN: L65910KL1992PLC006623,
Registered Office : W - 4/ 638A, Manappuram House, P.O. Valapad, Thrissur - 680 567, Kerala, India

హైదరాబాద్ కేంద్రంగా కియోటో సేకా' మల్టీమీడియా సేవలు

- ఈనెల 10న ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఎంవోయూ
- ఇకపై అందుబాటులోకి గేమింగ్, యానిమేషన్ కోర్సులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో:అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గేమింగ్, యానిమేషన్ స్టడీస్ అందిస్తున్న ప్రపంచంలోనే మొట్టమొదటి విశ్వవిద్యాలయం 'కియోటో సేకా' ఇకపై హైదరాబాద్ కేంద్రంగా సేవలు అందించనుంది. జనాప్‌కు చెందిన ఈ యూనివర్సిటీ తెలంగాణకు చెందిన ఐఏసీజీ మల్టీమీడియా కళాశాల ద్వారా కొత్త కోర్సులు ప్రవేశపెట్టి విద్యార్థులకు ఈ రంగంలో అద్భుతమైన అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా అంగీకారం కుదిరింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో ఈ నెల 10 టీ-హబ్ వేదికగా అవగాహన ఒప్పందం కుదుర్చుకోనుంది. మల్టీమీడియా గ్రాడ్యుయేషన్, పోస్ట్-గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్స్ దేశంలోనే తొలిసారిగా ఇక్కడ ప్రవేశపెట్టనుంది. ఈ అవగాహన ఒప్పందాన్ని ఐఏసీజీ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ పొలిన రామకృష్ణ, 'కియోటో సేకా' యూనివర్సిటీ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ కాంటెంపరరీ ఆఫ్రికన్ అండ్ ఏషియన్ కల్చర్స్ డైరెక్టర్ షిన్ మత్సుమురా పరస్పరం సంతకాలు చేయనున్నారు. ఈ విషయాన్ని ఐఏసీజీ సంస్థ ప్రిన్సిపల్ డాక్టర్ మాదిరాజు సురేష్, అకాడమిక్ డైరెక్టర్ చైతన్య సోమవారం మీడియాకు వెల్లడించారు. ఈ రెండు సంస్థల అవగాహన ఒప్పందాల ద్వారా భారత్-జపాన్ మధ్య విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర సాంకేతిక పరిజ్ఞానం మార్పిడి కార్యక్రమాలు పెరగను న్నాయి. గేమింగ్, యానిమేషన్ రంగంలో తెలంగాణలోకి ప్రపంచస్థాయి బోధన, అనుబంధ పరిశ్రమ అభివృద్ధికి సానుకూల వాతావరణం ఏర్పడనుంది. జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ సాహాయ, సహకారాలతో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగావకాశాలు పెరగను న్నాయి. ఈ రంగంలో విద్యార్థులు తమ ప్రతిభను నిరూపిం చుకునేందుకు అవకాశం దక్కనుంది. యానిమేషన్ రంగంలో జపాన్ ప్రపంచంలోనే ముందంజ లో ఉంది. ప్రపంచ యానిమేషన్ వినియోగంలో 60శాతానికి పైగా వాటా ఆ దేశానికే దక్కింది. యానిమేషన్ రంగం విలువ 25 యూఎస్ బిలియన్ డాలర్ల కంటే ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రతి యేటా 1,000 కొత్త గేమింగ్ శీర్షికలు, 300లకు పైగా అనిమేషన్ సినిమాలు మార్కెట్‌లోకి వెలువడుతున్నాయి. ఈ ఎంవోయూ ద్వారా తెలంగాణకు కొత్తగా ఉద్యోగావకాశాలు, పెట్టుబడులు, అవుట్‌సోర్సింగ్ అవకాశాలు లభించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

తెలంగాణ ప్రభుత్వము
నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ వారి కార్యాలయం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఎల్ఆర్. నెం.ఇ1/125/2025-26 తేది: 08-09-2025

రూ.540.00 లక్షల వ్యయంతో (25) నెం.ల సివిల్ పనుల కొరకు నమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. బిడ్ డాక్యూమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ **తేది: 09.09.2025న సా.5.00 గంటలు. 18.09.2025న సా.5.00 గం.ల వరకు** కమిషనర్, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ వారిచే టెండర్లు స్వీకరించబడును, మరియు వాటిని **18.09.2025న సా.5.00 గంటలకు** కమిషనర్, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లేదా మున్సిపల్ ఇంజనీర్‌చే తెరువబడును. తదుపరి వివరాల కొరకు, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్లాట్ ఫామ్ అనగా https://tender.telangana. gov.in దర్శించండి లేదా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించగలరు.

సం/- కమిషనర్, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్
DIPR Ro.No.7758-PP/CL/Advt/1/2025-26, Dt: 08.09.2025

వెలి వేస్తున్నారని మనస్తాపం?!

- గడ్డి మందు తాగి మహిళ ఆత్మహత్యా యత్నం
- పరిస్థితి విషమం.. వరంగల్ ఎంజీఎంకు తరలింపు
- పెద్ద మనుషుల వేధింపులు భరించలేక పోతున్నామని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- ఫిర్యాదు ఇచ్చిన రాత్రే ఆత్మహత్యాయత్నం ఘటన
- విచారణ నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి వెళ్ళిన మందమర్రి పోలీసులు

మంచిర్యాల, ఆంధ్రప్రభప్రతినిధి:మందమర్రి పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన గంగుల శాంత ఆదివారం రాత్రి గడ్డి మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు పరిస్థితి సీరియస్ గా ఉండడంతో ఆమెను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ ఆమె చికిత్స పొందుతోంది. అయితే ఈ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం వెనక కాలనీవాసుల వేధింపులు ఉన్నాయంటూ బాధి తురాలు మందమర్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం గమనార్హం.మా ఒక్క కుటుంబాన్ని దూరం పెడుతున్నారు. అంతేకాదు... మమ్మల్ని వెలివేస్తామని అంటున్నారంటూ బాధితురాలు శాంత ఆదివారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కాగా ఫిర్యాదు చేసిన రాత్రే ఆమె ఆత్మహత్యా యత్నానికి పాల్పడడంతో స్థానికంగా కలకలం రేపుతోంది. శాంతకుమారులైన సతీష్, శ్రీనివాస్‌సైతం తమ వాడకు చెందిన వారి వేధింపులు భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద మనుషుల వేధింపులు. వెలివేస్తామని చెప్పిన మాటలతో మనస్థాపానికి గురై గడ్డి మందు తాగిందని భావిస్తున్న శాంత కేసులో విచారణ కొనసాగు తోంది. విచారణ నేపథ్యంలోనే మందమర్రి పోలీసులు సోమవారం సాయంత్రానికల్లా ఎంజీ ఎం ఆసుపత్రికి చేరుకున్నారు.

వైద్యులను కలిసి బాధితురాలి కండిషన్‌తో పాటు కేసు వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది. ఇదే కేసు విషయమై మందమర్రి ఎస్సై రాజశేఖర్ ను ఆంధ్రప్రభ వివరాలు అడగ్గా... విచారణ జరుగుతున్నదని, తమపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదవుతుందనే ఆలోచనతోనే బాధితురాలు ముందస్తు ఫిర్యాదు ఇచ్చినట్లుగా చెప్పుకొచ్చారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు చెబుతామని ఆయన తెలిపారు.

ప్రొఫెసర్‌ను కత్తితో పొడిచిన విద్యార్థి

- నూజివీడు ట్రిపుల్ ఐటీలో దారుణం
- ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రొఫెసర్

నూజివీడు, ఆంధ్రప్రభ:నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఎగ్జామ్ హాల్‌లో ప్రొఫెసర్ అనుమతించలేదని సోమవారం మధ్యాహ్నం ఎంటెక్ విద్యార్థి రెండు కత్తులతో దాడి చేసిన సంఘటన ఇది. వివరాల్లోకి వెళ్తే.. ఎంటెక్ విద్యార్థి వినయ్ పురుషో త్తంను ఎగ్జామ్ హాల్లో పరీక్ష రాయడానికి ప్రొఫెసర్ గోపాల్ రాజు అను మతిం చలేదు. హెచ్ఓడీ పర్మిషన్ తీసుకురావా లని ప్రొఫెసర్ గోపాల్ రాజు చెప్పడంతో విద్యార్థి పురుషోత్తం కోపంతో తనతో పాటు తెచ్చుకున్న రెండు కత్తులతో ప్రొఫెసర్ నుదుటిపైన, చేతిపైన, వీపుపైన కింద పడేసి గాయపరిచాడు. ఈ సంఘట నను విద్యార్థులు అడ్డుకొని విద్యార్థిని సెక్యూరిటీకి అప్పగించారు. వినయ్ పురుషోత్తం సక్రమంగా క్లాసులకు రాకపోవడంతో పరీక్షకు అనుమ తించలేదు.

ప్రొఫెసర్ గోపాల్ రాజు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పక్కా ప్రణాళికలతోనే స్టూడెంట్ ప్రొఫెసర్‌పై దాడి చేశాడు. ప్రొఫెసర్‌ను మొదట నూజి వీడు ట్రిపుల్ ఐటీలో గల వైద్యశాలలో ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ విషయం నూజి వీడు ట్రిపుల్ ఐటీ లో సంచలనం రేకెత్తించింది. నూజివీడు పట్టణ పోలీసులు సదరు విద్యార్థిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రొఫెసర్ ఆరోగ్యం నిలకడగా ఉందని నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలి పారు. లోగడ నుండి సదరు విద్యార్థి వ్యవహార శైలి బాగా లేదని ట్రిపుల్ ఐటీ అధి కారులు తెలిపారు. ప్రొఫెసర్ గోపాల్ రాజ్‌కు 15 రోజు లు విశ్రాంతి అవసరమని వైద్యులు పేర్కొన్నారు. ప్రొఫెసర్ గోపాల్ రాజ్‌కు ఎడమ కంటిపై, ఎడమ మో చేతిపై, వీపుపై గాయాలయ్యాయి. నూజివీడు ట్రిపుల్ ఐటీ అధికారులు విద్యార్థిపై ఫిర్యాదు చేసి.. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం పంపడం జరిగింది.

INGEGRATED THERMOPLASTICS LTD

Integrated Thermoplastics Limited
CIN: L25209TG1994PLC016939
Sy. No. 375, Manoharabad (V), Toopran (M), Medak Dist. Telangana-502334

NOTICE OF 31ST ANNUAL GENERAL MEETING TO BE HELD ON TUESDAY, 30TH SEPTEMBER 2025 AT 12:00 P.M. AT SY.NO.375, MANOHARABAD (V), TOOPRAN (M) MEDAK DIST., ANDHRA PRADESH, TELANGANA, INDIA – 502334

Dear Member(s),

Pursuant to Section 110 and Section 108 of the Companies Act, 2013 ("the Act") read with Rule 20 of the Companies (Management and Administration) Rules, 2014 (as amended) and Regulation 44 of SEBI (Listing Obligations & Disclosure Requirements) Regulations 2015 (as amended), and MCA Circulars dated April 08, 2020, April 13, 2020 and May 05, 2020 the Company is providing facility of remote e-voting to its Members in respect of the business to be transacted at the 31st Annual General Meeting. For this purpose, the Company has entered into an agreement with Central Depository Services (India) Limited (CDSL) for facilitating voting through electronic means, as the authorized e-Voting's agency. The facility of casting votes by a member using remote e-voting as well as thee-voting system on the date of the 31st Annual General Meeting will be provided by CDSL

In line with the Ministry of Corporate Affairs (MCA) Circular No. 17/2020 dated April 13, 2020, the Notice calling the 31st Annual General Meeting has been uploaded on the website of the Company at www.integratedthermo.com. The Notice can also be accessed from the websites of the Stock Exchanges i.e. BSE Limited at www.bseindia.com. The 31st Annual General Meeting Notice is also disseminated on the website of CDSL (agency for providing the Remote e-Voting facility and e-voting system during the 31st Annual General Meeting) i.e. **www.evotingindia.com**

Shareholders holding the shares in physical mode are requested to notify immediately the change of their address and bank particulars to the R&T Agent of the Company. In case shares held in dematerialized form, the information regarding change of address and bank particulars should be given to their respective Depository Participant.

If you have not registered your email address with the Company/ Depository Participant(s) you may please contact your Depository Participant (DP) and register your email address as per the process advised by your DP.

Shareholders whose names are recorded in the Register of Members or in the Register of Beneficial Owners maintained by the Depositories as on the Cut-off date i.e. Tuesday, September 23, 2025, shall be entitled to avail the facility of remote e-voting as well as e- voting system on the date of the AGM.

The remote e-voting will commence on Friday, September 26, 2025 at 9.00 A.M. and will end on Monday, September 29, 2025 at 5.00 P.M. During this period, the shareholders of the Company holding shares either in physical form or in demat form as on the Cut-off date. i.e. Tuesday, September 23, 2025 may cast their vote electronically. The shareholders will not be able to cast their vote electronically beyond the date and time mentioned above and the remote e-voting module shall be disabled for voting by CDSL thereafter.

The voting rights of the shareholders shall be in proportion to their share in the paid-up equity share capital of the Company as on the Cut-off date i.e. Tuesday, September 23, 2025.

For INTEGRATED THERMOPLASTICS LIMITED
Sd/-
VYDANA VENKATA RAO
CHIEF FINANCIAL OFFICER

PLACE: HYDERABAD
DATE: 08.09.2024

PHOTON CAPITAL ADVISORS LTD.

(CIN: L65910TG1983PLC004368)
Regd. Office: Plot # 90-A, Road # 9, Jubilee Hills, Hyderabad - 500 033, Telangana, India. Tel. No: +91 9951339995, Website: http://www.pcalindia.com, E-mail Id: info@pcalindia.com

NOTICE

(A) ANNUAL GENERAL MEETING:

Notice is hereby given that the 40th annual general meeting of PHOTON CAPITAL ADVISORS LIMITED will be held on Tuesday, the 30th day of September, 2025 at 10:00 a.m. at the registered office of the Company situated at Plot No.90-A, Road No.9, Jubilee Hills, Hyderabad- 500 033, Telangana, to transact the business as detailed in the notice of AGM which is despatched to the members.

The company has on September 06, 2025 completed the dispatch of the annual report containing the notice of the AGM along with the audited standalone and consolidated financial statements for the financial year ended March 31, 2025 and the reports of the Auditor's and Director's, to the members whose names appear in the Register of members for those holding in physical mode and as downloaded from NSDL/CDSL for those holding in dematerialized mode, as on September 21, 2025 either by e-mail to the e-mail Ids registered with the company/Registrar & Share Transfer agents(RTA)/Depository Participant(s) as the case may be or by post at the address registered with the company/RTA. The annual report and other communications sent electronically have been displayed on the company's website *www.pcalindia.com* and shall also be available for inspection by the members at the Registered office of the Company on all working days, except Saturdays, Sundays and public holidays, between 11.00 a.m. and 1.00 p.m. up to the date of the AGM.

(B) BOOK CLOSURE:

Notice is further given pursuant to section 91 of the Companies Act, 2013 read with rule 10 of the Companies (Management and Administration) Rules, 2014 and regulation 42 of SEBI (LODR) Regulations, 2015, the Register of members and Share transfer books of the Company will remain closed from Monday, September, 22, 2025 to Tuesday, September 30, 2025 (both days inclusive) for the purpose of 40th annual general meeting.

(C) E-Voting:

In compliance with the provisions of section 108 of the Companies Act, 2013 read with Rule 20 of the Companies (Management and Administration) Rules, 2014 and as amended from time to time, the members are provided with the facility to cast their vote electronically from a place other than the venue of the AGM (remote e-voting) on all resolutions set forth in the notice for which the Company has engaged the services of KFin Technologies Limited (KFin) as e-voting agency.

The remote e-voting period commences on Friday, September 26, 2025 from 10.00 a.m. (IST) and ends on Monday, September 29, 2025 at 5.00 p.m. (IST). During this period, members of the Company, holding shares either in physical form or in dematerialized form, as on the cut-off date of Sunday, September 21, 2025, may cast their votes electronically. The remote e-voting module shall be disabled for voting thereafter and shall not be allowed beyond the said date and time.

In case a person has become a member of the Company after despatch of AGM Notice but on or before the cut-off date for e-voting i.e. Sunday, September 21, 2025, he/she may write to KFin on the email-id *evoting.kfintech.com* requesting for the User ID and Password. If the member is already registered with KFin for e-voting the member can use the existing User ID and Password for casting their vote through remote e-voting. KFin shall also endeavour to send User ID and Password to those new members whose email ids are available.

In terms of the Companies (Management and administration) rules, 2014 and amended from time to time, the Company, in order to enable its members who do not have access to e-voting facility, has enclosed a Ballot Form along with the annual report to convey their assent or dissent in writing in respect of the resolutions as set out in the notice together with postage prepaid self-addressed business reply envelope so as to reach the scrutinizer on or before Monday, September 29, 2025 at 5.00 p.m. (IST).

The members, who have not cast their vote either through remote e-voting or through Ballot Form, can exercise their voting rights at the AGM. The Company will make necessary arrangements in this regard at the AGM Venue.

Members, who have cast their vote by remote e-voting prior to the AGM may also attend the AGM, however those members shall not be entitled to cast their vote again at the AGM.

In case of any grievance in respect of e-voting, members may refer to the Help & Frequently Asked Questions (FAQs) and E-voting user manual available at the download section of https://evoting.kfintech.com (KFin Website) or contact Mr. Mohammed Shanoor, KFin Technologies Limited (Unit: Photon Capital Advisors Limited), Selenium Building, Tower B, Plot 31-32, Gachibowli, Financial District, Nanakramguda, Hyderabad-500 032 or at einward.ris@kfintech.com or call KFin's toll free No. 1-800-309-4001 for any further clarifications.

The result of a voting shall be announced on or after the AGM of the Company. The results declared along with the scrutinizer's Report shall be placed on the Company's website www.pcalindia.com and on the website on the website of KFin *https://evoting.kfintech.com* for information of the members, besides being communicated to the Stock Exchanges.

A member entitled to attend and vote at the AGM is entitled to appoint a proxy to attend and vote instead of himself and the proxy need not be a member of the Company. The Instrument appointing the proxy, in order to be valid and effective should be deposited at the registered office of the Company not later than forty-eight hours before the commencement of the AGM.

The annual report along with the notice of the AGM is available on the website of the Company at www.pcalindia.com and KFin website at *https://evoting.kfintech.com.*

Place: Hyderabad
Date: 08-09-2025

Sd/-
Sobharani Nandury
Whole Time Director